


# బామ్మర్ది

## కొలువ మల్లయ్య

"అరేయ్
బామ్మర్దీ...!
ఇట్రార.. ఊకూకె
నా ఎంబడి
పడ్తున్నవేందిర...?
మరయితె నన్ను లగ్గం
చేసుకుంటావా...? అయితే పారా బామ్మర్దీ...
మీ నాయిన్నతోని మాట్లాడుదాం... పోదామార...?"

పక్కనున్న పొలాలమీది నుంచి చల్లగా పైరగాలి వీస్తుంది... గుట్టకిందున్న చెలుకల ఎడ్లు బరుకూ బరుకున మేస్తున్నయి. చెట్టుకింద కూసొని వయ్యి సదువుకుంటున్న నేను ఈ మాటలు విని తలపైకెత్తి చూసిన... దిగ్గున లేచి నిల్చున్న... నాకు కొన్ని గజాల దూరంలనే ఉన్నారు వెంకట్రెడ్డి, బుచ్చమ్మలు. వెంకట్రెడ్డి అంగీగల్ల బుచ్చమ్మ చేతిలుంది... ఈ మాటలన్నదీ బుచ్చమ్మే... ఎవర్నో కాదు... మా ఊరిపెద్ద దొర కొడుకు వెంకట్రెడ్డిని...

బుచ్చమ్మంటే ఎవరో కాదు. మా ఊరి మాదిగ బొందాలు బిడ్డ... అంటే మాదిగ కులంది...ఆమె నల్లగుంటది... బొద్దుగ ముద్దుగ పోత పోసినట్టుంటది. కాయకష్టం చేసిన పెయ్యి గద... బలంగుంటది. సొగబారినట్టుంటది... నల్లరూపునున్నా మొకంల కళుంటది. వాళ్లది అంటరాని కులమని పేరున్నా ఆమెను చూస్తేనే ముద్దు పెట్టుకోవా లనిపిస్తది...

అన్ని ఊళ్లల్ల ఉన్నట్టే మా ఊళ్లె గూడ అంటరానితనముంది. మాది వెనుకబడిన కులమే అయినా మాదిగోల్లంటె మా ఇంట్ల గూడచిన్నచూపే... మా తాత నా చిన్నప్పుడే చచ్చిపెయిండు. ఆయన మాదిగవాడకు పోతే బట్టపీలిక కూడా కాలుకు తలుగకుండ చూసుకునెటోడట. ఒకవేళ బట్టపీలిక కాలుకు తలుగుతె ఇంటికచ్చి బట్టలన్ని ఉతికి పెయ్య కడుక్కున్నంకనే లోపలికి పోయెటోడట. మూతికడ్డంగ నెత్తి రుమాలు కొస పెట్టుకునెటోడట. అంటే మాదిగవాడ గాలిగూడ తలుగద్దన మాట. మా తాత మంచోడేకాని గీ విషయంల గిట్లెందుకుండెటోడో తెలువది. నా

చిన్నతనంల మాలమాదిగ లెవ్వలు గుల్లకు పొగ చూల్లేదు. బతుకమ్మాడంగ చూల్లేదు... గిత గోరంగుండె అంటరానితనం.

మా నాయిన్న మా తాతంత మొండోడు కాదుగని వాళ్లను ముట్టుకోవద్దు బిడ్డా అనెటోడు. ముట్టుకున్నట్టు తెలిసినా తెలువన ట్టూకుండెటోడు...నేను చిన్నప్పటికెల్లి అన్ని తీర్ల వయిలు బాగా సదివెటోడ్ని. సంస్కర్తల గూర్చి బాగనే సదివెటోన్ని. అందుకోసం నాకంటరానితనమంటె నచ్చకపోవు. మనిషిని తాకుతె ముట్టుడేందని కోపమచ్చేది. కాని నేనేం జేస్త? గొంగట్ల బువ్వ తినుకుంట వెంట్రుకలు రావద్దంటెట్ల? అయితె దొరలు, పటేండ్లు అంటరానితనంను బాగ పాటించెటోల్లు... నేను డిగ్రీ సదువుకచ్చేవరకు కొంచెం కొంచెం మార్పచ్చినా గా ముట్టుడుండె.. దొరల కాలమే నడుత్తంది... గసోంటి కాలంల ఓ మాదిగోల్ల పోరి దొరకొడుకును పట్టుకొని 'బామ్మర్దీ' అనుడు, గల్ల పట్టుకునుడు నాకు మస్తు సంబురమనిపంచింది. గా మాటలు విని నేను మస్తు ఖుషీ పడ్తన్న..

అయ్యో నేను గీ సంగతి చెప్పనే లేదుగద! డిగ్రీ సదివెటోన్ని నే నెడ్ల గొట్టుకోని గా చెలుకల్ల కెందుకచ్చిన్నో చెప్పలేదుగద! నేను కరీంనగర్‌ల బి.ఎస్సీ చదువుతన్న... దసుర సెలువులకని ఇంటికచ్చిన... కావుదనపు కులంల సదువుకున్నా పని జెయ్యక తప్పది... నాకు ఎవుసపనులన్నత్తయి...నేను బువ్వదిని వాకిట్ల మంచాల కూసున్న... ఓవయి ముందుటేసుకొని సదువుతన్న...

"శంకరన్నా... శంకరన్నా" అని పిలిచిండు మా అయ్య.

"ఏందే నాయిన్న?" అన్న నేను.

"ఇగో...గా కొట్టంల ఎడ్లు ఈగలు

గొట్టుకుంటున్నాయి. వాట్నిడుసక పొయ్యి మేపుక రాపో" అన్నడు.

"నాయిన్నా! నాకు బాగ సదువుకునేదున్నదే" అన్న

"నాకు బాగ పనుంది బిడ్డ! లేకుంటె సదువుకున్న పొల్లగాన్ని నిన్నెందుకు పొమ్మంట... అయినా సెలువులేనాయె... ఏం సదువుడు తియ్యి... బాగ సదువుతె పిసలేత్తది? నీకెప్పుడు సదువు రందే" అన్నడు నాయిన్న.

"సెలవులయితేందే నాయిన్న? ఎంత జదివినా ఒడువది సదువు... నాకు బాగ సదువుకునేదుంది... నేను వట్టిగంటలేదు" అన్న నేను.

"నువ్వు పోయెటప్పుడు ఓ వయ్యి కొంటవో... ఎడ్లను చెలుకల దోలి చెట్టుకింద కూసోని సదువుకుంటయిపాయె... తావ కోసారి వాట్ని సూడాలె... నడుమో పారి నీల్ల వెట్టు... రెండు పనులయితయా కావా?" అన్నడు

నాయిన్న సెప్పిన ఉపాయం మంచిగుందనిపించింది. ఇదువరకు నేను గట్లనే సదువుకునేటోన్ని... ఇగ తప్పదని ఎడ్ల తోలుకోనచ్చిన...

బుచ్చమ్మ వెంకట్రెడ్డి గల్ల వట్టుకునుడు మస్తనిపించింది నాకు... గంత దగ్గరగ, గట్ల బుచ్చమ్మనెప్పుడు సూల్లేదు నేను. మస్తు సంబురవడుకుంట నిల్సున్న నేను.

'భేష్ బుచ్చమ్మా! చిన్నదొరనే బామ్మర్దీ అని గల్లా పట్టిన నీకు నా దండాలు... అందరు నీ తీరుగుంటె ఎంత మంచిగుండు"

నా అండ్ల నేనే అనుకున్న...

అటేటు సెలిపిచ్చుకొని గల్ల ఇడిపించుకున్నడు వెంకట్రెడ్డి. తనండ్ల తానే ఏందో గులుగుతండు...

"నీకు లగ్గం గాలే... నాకు లగ్గం గాలే... లగ్గం జేసుకుంటవా చెప్పు" అంది

"నేనెవ్వలనుకుంటున్నవు? ఓ మాదిగ దాన్నెట్ల లగ్గం జేసుకుంట?"

"ఎందుకు చేసుకోవు?"

"మీరు అంటరానోల్లు..."

"అంటేంది?"

"మిమ్ములను తాకుతె ముట్టుడు"

"మరి నన్నిప్పుడు తాకినవుగద...? ఏమన్నంటింద?"

ఇంతల్నే నలుగురైదుగు రచ్చిండ్రక్కడికి.

వెంకట్రెడ్డి కోపంతో, అవమానంతో ఊగిపోతున్నడు...

"లగ్గం జేసుకుంటానికేమో పనికిరాను... నీతోని పండుకుంటానికేమో పనికత్త... గంతేనార బామ్మర్ది... మరప్పుడు ముట్టుడేడికి పోతది? ఆ పనికి ముట్టుట్లేదా?" సూటిగడిగింది బుచ్చమ్మ. వెంకట్రెడ్డికి మరింత అవమానమైంది.

"నీ సంగతి నేం జూత్త... నువ్వెట్ల లొంగవో నేంజూత్తనే... మాదిగ దానికట లగ్గం జేసుకునుడు కావన్నట... నువ్వు నాకు దొరుకక పోతవా?" అనుకుంట వెల్లిపోతండు వెంకట్రెడ్డి.

"పోరా... పో బామ్మర్దీ... నువ్వు చూసేదేంది? నీ దొరతనముంటె మల్చిపెట్టుకో" అని పక్కడపక్కడ నవ్వింది బుచ్చమ్మ.

ఆమె ధైర్యానికి నాకు షానసంబరుమయింది. ఆడోల్లంత గింత ధైర్యంగుంటె ఎంతటి మొగోడయినా తోకముడువడా అనిపించింది.

"ఏంది? ఏం చూస్తున్నారిక్కడ? మీగ్గూడ నేను గావన్నా... నేనేం ఎర్రగ బుర్రగ లేను గద! నల్లగ జీడిత్తోలున్న... కండబట్టున్ననని

మిగతా 74వ పేజీలో....

బ్యాంకింగ్ సేవలకై మీరు ఫోన్ చేసిన మరుక్షణం మీముందు

కోస్టల్ బ్యాంక్

డిపాజిట్లపై వడ్డీ రేట్లు

| | | P.a. |
|---|---|---|
| సేవింగ్స్ ఖాతాలపై | | 4.00% |
| కరెంటు " | | 1.00% |
| 15 రోజుల నుండి | 45 రోజుల వరకు | 5.50% |
| 46 రోజుల " | 90 రోజుల " | 6.75% |
| 91 రోజుల " | 179 రోజుల " | 7.75% |
| 180 రోజుల " | 1 సం॥ లోపు | 8.25% |
| 1 స॥ " | 2 సం॥ల " | 8.50% |
| 2 సం॥లు " | ఆపైన | 9.00% |

ఖాతాదారులకు మా అనువైన డిపాజిట్ పథకాలు

కనకవర్ష, నిత్య, ఫిక్సిడ్

మెడిక్లెయిమ్ లింక్‌డ్ స్కీమ్

వనితా వికాస్, రికరింగ్

క్యాష్ సర్టిఫికెట్స్

సీనియర్ సిటిజన్స్‌కు 0.5% అధిక వడ్డీ

డిపాజిట్లపై లక్షరూపాయల వరకు DICGC ఇన్సూరెన్స్ కలదు

మా ఖాతాదారులకు అతి తక్కువ ప్రీమియంతో మెడి క్లెయిమ్ పాలసీ

కోస్టల్ బ్యాంక్ COASTAL BANK

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లి.

కమర్షియల్ బ్యాంక్

కార్పొరేట్ ఆఫీస్ : బీసెంట్‌రోడ్, విజయవాడ-2

ఫోన్ : 579143, Fax : 579144, E-mail : vjwareabank@sancharnet.in

మా బ్రాంచిలు

❖ విజయవాడ : 27-16-75, బీసెంట్ రోడ్, గవర్నర్‌పేట ☎ (0866) 579141, 42
❖ ఏలూరు : MRC రెసిడెన్సి, R.R. పేట ☎ (08812) 22519
❖ జంగారెడ్డిగూడెం : 14-144D, అశ్వారావుపేట రోడ్ ☎ (08821) 26100
❖ తణుకు : ఆదర్శ కాంప్లెక్స్, వేల్పూరు రోడ్ ☎ (08819) 29601
❖ నూజివీడు : సిరి ఆర్కేడ్, బస్ స్టాండ్ రోడ్ ☎ (08656) 34933
❖ గుంటూరు : లక్ష్మీపురం మెయిన్ రోడ్ ☎ (0863) 237785
❖ నరసరావుపేట : 6-1-211, మల్లమ్మ సెంటరు ☎ (08647) 27415
❖ రేపల్లె : 10-14, నిజాంపట్నం రోడ్, బస్ స్టాండ్ దగ్గర ☎ (08648) 24404

TEJA PUB

...71వ పేజీ తరువాయి

సూత్తంద్రా? గిదికూసుండి తింటె వచ్చింది గాదు.. పనిజేసి తింటె వచ్చింది... వయసుతో వచ్చింది... నన్ను ముట్టుకుంటెనేమో ముట్టుడు... మరా పనికి ముట్టుడు లేదా?" అందర్ని గద్దరించనట్టంది.

"ఏం లేదు బుచ్చమ్మా... మా పనుల్ల మేమున్నం... గిక్కడేదో లొల్లవుతుందని వచ్చినం" అని ఎక్కడోల్లక్కడెల్లిపెయింద్రు...

"సారూ! నువ్వు బుద్ధిగ సదువుకుంటున్నవు... ఆడోల్లను కన్నెత్తిగూడ సూడవని నాకెరికే... మీ అవ్వయ్య కష్టపడి సదివిత్తంద్రు... మంచిగ సదువుకో... సెడిపోవన్నంటె ఎక్కడైనొక్కటే" నాతోనని అక్కన్నుంచెల్లిపెయింది బుచ్చమ్మ.



ఆమె మాటలకు నా శరీరం గజ్జగజ్జ వణికింది. పైకట్ల కనవడ్డా నేను గూడ మానసిక వ్యభిచారం చేస్తున్నోడినే... పైగా నవయవ్వనంలో ఉన్నోడు...

బుచ్చమ్మ పోయిందిక్కే నోరప్పళిచ్చి చూస్తున్న నేను... ఇంతల్నే మా చిన్నాయిన్నచ్చిండు... మానాన్నంటె భయంగాని మా చిన్నాయన్న నాతోని ఫ్రీగుంటడు...

"బుచ్చమ్మ దిక్కే చూస్తున్నవు... దాన్ని చేసుకుంటావా? అది నీకు మరుదల వరుసయితది" అన్నాడు... ఆ మాటలు నాకు షాకిచ్చినట్టయినయి...

నాలో ఆదర్శాల వేడుంది. కాని కులాంతర వివాహం చేసుకునే ధైర్యం లేదు. అండ్ల ఓ మాదిగపిల్లతో ఇది సాధ్యమా? అట్ల జేసుకొని ఊళ్లో బతికే పరిస్థితులున్నయా?

"గవ్వేం మాటలే చిన్నాయిన్న? గట్లంటవేంది?" అన్న...

"అట్ల దిల్లగి కన్నగదా బిడ్డ" అని "అది రాచ్చసి... అందుకే నెగ్గుకత్తంది... లేకుంటె దాని బతుకెప్పుడో కుక్కలు చింపిన విస్తరోలయ్యేది... అట్ల ఎంత మంది బతుకులో అయినయి... దొరల పోరగాండ్లున్నరు గద" అన్నడు.

"చిన్నాయిన్నా! మరి మాదిగమన్నెపోల్లను ముట్టుకుంటె ముట్టుడ్రని... మరాల్లను దొరలు పాడుజేత్తరు గద! గప్పుడెటువోతది ముట్టుడు?" అన్న...

"గసొంటి పెద్దపెద్ద సంగతులు నాకేమెరుక బిడ్డ... నేనట్టి మోటుగాన్ని... సదువు శాత్రం లేనోన్ని... అయినా నీకు గివ్వన్నెందుకు? మంచిగ సదువుకో"

అని చిన్నాన్న వెళ్లిపెయిండు...కని నా మనసు మాత్తురం బామ్మర్ది చుట్టే తిరుగుతుంది. ఆమె ధైర్యం నాకు నచ్చింది.. చిన్నాన్న గమ్మత్తుకే అన్నాడుగని ఆమెను చేసుకుంటే అన్నాలోచన చ్చింది....కానది సాధ్యమా? అట్లయితే మా అవ్వయ్యలు బతుకుతరా? దొరలు మమ్ముల నూల్లె ఉండనిస్తరా? ఎడ్లను కావుల దిక్కు కొట్టుకపోయి నీళ్లపెట్టుకచ్చిన... చెలుకలిడ్సి పెట్టిన... బామ్మర్ది గురించే ఆలోచించుతన్న... ఇగ నాకు వయ్యి చదువ బద్దయిత లేదు...

"ఏంది బావేమొ ఆలోసించుతన్నవు?" అనుకుంట నా దగ్గిరికచ్చిండు ఓదెలు... నాకు బామ్మర్ది వరసయితడు... పదవతరగతి దాక సదివి బందుజేసిండు... ఎవుసం జేత్తున్నడు.

"ఏంలేదు... ఏంలేదు.." తప్పించుకోవాలనుకున్న ఓదెలిడ్సి పెట్టలేదు... "అయ్యో... చెప్పగూడనిదయితే చెప్పకు... బావవనిడిగితి" అన్నాడు.

బావబామ్మర్దుల వరుసలతోని పరాచికాలడుకుంటం మేం... నాతోనే చదువుకున్నోడు... మేమ మంచిగుంటం... గయినెతోని చెప్పకుంటెట్లనుకున్న...

"బుచ్చమ్మ వెంకట్రెడ్డిని బామ్మర్దీ అనుకుంట గల్లా పట్టింది... నాకు గాసంగతి మస్తు సంబురమనిపించిది. దొరకొడుకునో మాదిగోళ్లపిల్ల గిట్ల జేసుడంటె మాటలా?" అన్న.

నా మాటలకు పక్కడ పక్కడ నవ్విండు ఓదెలు...

"గదా బావ... నీకొక్కనికేంది? నాకు గూడ మస్తు ఖుషీ అనిపిత్తది. మూతిమీద మీసం లేకున్నా మనూల్లె మొగోడెవలంటె గా బుచ్చమ్మొక్కతె. ఎవ్వలం జూడది... ఎంత కొమ్ములు తిరిగిన మొగోల్లనయినా బామ్మరిదంటది... దొంగనాకొడుకులు దొరలకు దాని శరీరమైతె కావాలె... గక్కడ ముట్టుడేం లేదు... మాదిగోల్లంటెనేమొ ముట్టుడట... అదట్ల నోరు వెట్టుకొని బతుకుతంది... గందుకే ఎంతమంది ఎంబడివడ్డా ఎవ్వలకు లొంగలేదు... దాన్నోరు, ధైర్నమే అది సెడిపోకుండ కాపాడుతన్నయి. పిడికెడు పిడికెడు మీసాలున్నోడు కూడా దాని ముందు జంకుతడు... కాని ఎంతయినా మాదిగి కులమాయె... అందరికండ్లు దాని మీదనే... ఎంత కాలమని మానం గాపాడుకుంటది? ఎంత తెగింపున్నా అట్లనే ఉండుడు నాకైతె నమ్మకం లేదు. ఎంతయిన బామ్మర్ది బామ్మర్దే. నోరుగలాడది... దాన్ని గురించి నువ్వేం ఆలోసించకు... మంచిగ సదువుకో" అని పొలం దిక్కెళ్లిపోయిండు ఓదెలు...

'బామ్మర్ది... బామ్మర్ది... బామ్మర్ది' చెలుకలున్నా, పొద్దుగూకినంక ఇంటికిపెయినా నా ఆలోచనలు ఆమె చుట్టే తిరుగబట్టినయి.. అంటరాని కులం అని చెప్పబడే ఓ ఆడది ఎవరికీ లొంగకుండా అంత ధైర్యంగా ఉండడం నాకు మంచిగనిపించింది. కాని ఎంత కాలముంటుంది? నాకామె మీద ఇష్టం రోజు రోజు కెక్కువయితంది... చిన్నతనంల ఆమెను గురించి చూసిన సంగతులు యాదికి రాబట్టినయి... మోటబావి కొమిరెలెక్కి నీల్లల్ల దునికేది బుచ్చమ్మ. డై గొట్టేది... ఆమెను పిచ్చిపిచ్చి చెయ్యనిచ్చేది కాదు. చిన్నప్పటి నుంచే మొండిగ ధైర్నంగ బతికేది.

ఆ రోజు నుండి నాకామెపై ఇష్టం ఇంకింత పెరిగింది. అదేం చిత్రమో? నల్లగా... అంతగా అందంగా లేని బుచ్చమ్మపై దినదినం ఇష్టం పెరుగవట్టింది. ఎంత వద్దనుకున్నా నే నామేతోని మానసిక వ్యభిచారం చేస్తున్న... నా చదువయి పోయి ఉద్యోగం కోసం వెతుకుతున్నా ఆమె మనసులోనే ఉంది... ఆమె గురించి తెలుసుకుంటనే ఉన్న... ఆమె కోసం ఎంతోమంది ప్రయత్నం చేస్తున్నరు... కానా బామ్మర్ది ఎవ్వలకు లొంగుతలేదు. కాని ఎంత కాలం అట్లుంటుంది? మా ఊరిలాంటూళ్లో అదసలే సాధ్యం కాదన్న సంగతి నాకెరికే... మరి నేనే ఆమెను లగ్గమాడితే? నూనూగు మీసాల నూత్న యవ్వనపు వయసులో అట్లనుకోకుండా ఉండలేకపెయిన. కానది సాధ్యం కాదన్న విషయం నాకెరికే... ఊళ్లెకెళ్లినప్పుడామె కనవడితె ఆరాధనగ చూసెటోన్ని... ఆమె చూస్తుందని తెలిస్తె మాత్తురం చూపులు తిప్పుకునెటోన్ని. మరి కొన్నేండ్లు గడిచినయి... ఊళ్లె కొన్ని మార్పులచ్చినయి. నాకు నౌకరయింది... గీ నడుమ ఆమె గురించాలోసించలేదు.. ఓసారి ఊళ్లెకు పోయిన... బామ్మర్ది యాదికచ్చింది... బామ్మర్ది ఓదెలు కలిసిండు...

"ఏయ్ బామ్మర్దీ... అదే ఆ బామ్మర్ది ఏమయింది? లగ్గమైందా?" అన్న... నామాటలకు ఓదెలు ముఖంల రంగులు మారినయి.

"లగ్గమా? అందరి తీరుగ దానికి చిన్నప్పుడు లగ్గమైనా మంచి గుండునేమొ... కాకపాయె... అందరి చూపులు దానిమీద నేనాయె... అసొంటోల్లు మానం కాపాడుకునుడెంత కష్టమో నీకెరికే కదా! పేదోని పెండ్లాం అందరికి మరుదలే అన్నట్టు దాన్ని పాడు జేసుటానికందరు కోశిశ్ చేసింద్రు...

ఆ కులంపై ఉన్న చిన్నచూపు దాన్నెవ్వలైన పొందచ్చున్న భావం దానికి కష్టాలు తెచ్చిపెట్టినయి. అయినా అదెవ్వలకు లొంగుకుంటనే తనను తాను కాపాడుకున్నది. ఆఖరుకు దాంతోని చెంపదెబ్బ తిన్న వెంకట్రెడ్డే దాన్ని బోల్తా పడగొట్టిండు... ఏం జెప్పిండో ఏమో దాంతోని కలిసిండు--దాన్ని లగ్గం జేసుకుంటనని నమ్మించిండట... ఏమైందో ఏమోకని దానికి బొత్తయింది. గీ నడుమ ఊళ్లో సంఘాలచ్చె... అన్నలచ్చిరి... లొల్లి లొల్లుండె... ఇదువరకయితె గిదో లెక్కే కాదు గాని గిప్పుడు వాళ్లింటలేరు... ఇయ్యాల్లనే పంచాయితి... వెంకట్రెడ్డి ఇంటి ముందట్నే... అటుపోదాం పా" అన్నాడు.

ఇద్దరం గల్సి అటుపెయినం. వెంకట్రెడ్డి ఇంటి ముంగట బాగమందే వున్నరు. పడుసు పొరగాండ్లు సానమందే వున్నరు... ఢీ అంటే ఢీ అనెటట్లున్నరు... బుచ్చమ్మ అరుగుకానుకొని నిల్సునుంది... ఆమె ముఖంలేం పశ్చాత్తాపం కనవట్లేదు నాకు... మొండితనం, ధైర్యం కనిపించింది...

"ఓ వీళ్లు పత్తిత్తులని పంచాయతులట... పులి బక్కపడితె పురిచారలు బక్కపడుతయా? దొరింట్లనే ఓ మాదిగిది ఉంటనంటేమన్నట్టు? ఇదెక్కడన్నుందా?" కోపంగన్నడు పోలీసుపటేలు..

"పోలీసు పటేల్ సాబ్... కొంచెం మర్యాదగ మాట్లడుండ్రి... అటెనుకేమన్నయితె మాకైతె తెలువది' అన్నాడో దళిత యువకుడు.

"ఏం జేత్తరు? మీరనుకునే అన్నయి మమ్ముల చంపుతరా? మీరంత వాపును జూసి బలుపనుకుంటండ్రు... అమ.. నిజమే అనుకుందాం... నా కొడుకు దాన్తోని గడిపిండనే అనుకుందాం... అయితేందట? అది బాగ పత్తిత్తా? మొగోల్లను గూడ బామ్మర్ది అని పిలిచేదెంత పత్తిత్తో తెలువదా? దానికి నా కొడుకొక్కనితోనే సంబంధమున్నద నెందుకనుకోవాలె? దాన్ని మా ఇంట్ల తోల్తనంటేమన్నట్టు? ఓ అంటరాని కులపాడదాన్ని దొరింట్ల తొల్తనంటె ఐపోతదా? అంటుకుంటేనే ముట్టుడంటె ఇంట్లకే వత్తనంటె ఏమన్నట్టు? గిదెక్కడన్నున్నదా?' అన్నడు పెద్దదొర రాంరెడ్డి.

ఇగ బుచ్చమ్మ ఊకుండదలచుకోలేదు... ముంగటి కురికచ్చింది. "అయ్యా!... దొరలూ! పటేండ్లూ... పెద్దలోకులూ... మేం పత్తిత్తులం కాం... కాని మీరు, మీ అడోల్లెంత పత్తిత్తులో లోకానికెరికే... మీ చెట్టుకింది భాగోతాలెవ్వలకు తెలువయుని? మేం పత్తిత్తులమో కామో కాని మమ్ములను పత్తిత్తులు కాకుండ చేసింది మీరేగద! మమ్మల్ని మా సందాన మమ్మల బతుకనిచ్చిండ్రా? బతుకనిస్తున్నరా? మా ఆడోల్ల మానాలను దోచుకున్నదెవ్వలు? అయ్యా! మమ్ముల నంటరానోల్లన్నరు... అన్ని పనులు జేసే మేం అంటరానోల్లమెట్లయినమో మాకయితె తెలువది...మమ్ముల తాకితె ముట్టుడంటిరి. మరి మాదగ్గర పంటె ముట్టుడులేదా? వట్టిగ తాకుతెనే ముట్టుడయితె శరీరాలు శరీరాలు కలిత్తె ముట్టుడు గాదా? మరి గప్పుడుగా ముట్టుడెక్కడికి పోతది? ఎట్ల పోతది? రెడ్డి దొరలూ! వెలమదొరలూ! బామని దొరలూ... చెప్పండ్రి పటేలా? నన్ను లగ్గం జేసుకుంటనని నమ్మిచ్చిండు వెంకట్రెడ్డి. నాకు దగ్గరైండు... పొట్ట జేసిండు... గిప్పుడేమొ పత్తిత్తులా అనవడ్తిరి... ఎవ్వలెంత పత్తిత్తులో కాని అన్నమాట ప్రకారం నన్ను లగ్గం జేసుకోవాలె... నేను దొరింట్లనే ఉంట"

ఉన్న సంగతి బాజేప్త సెప్పింది బుచ్చమ్మ. నేను లోపల్లోపల మస్తు ఖుషీ పడ్డ... బైటికనే ధైర్యం లేదు...

"అయితె దొర్సాని లెక్కచ్చి ఇంట్లుంట నంటవా? లేకుంటె నిన్నుంచుకొమ్మంటవా? దొర కొడుకు నిన్నుంచుకుంటడు తియ్యి" ఎగతాళిగ అన్నడు విజయరావు దొర...



అమృతా

THE GRINDS

టబుల్ టాప్ వెట్ గ్రైండర్

భారతదేశంలో మొట్టమొదటి

3 GRINDING STONES




24 Months Warranty

- 2 లీటర్ల సైజు
- ఖరీదుకు సరియైన విలువ
- 3 సమాంతర ఒత్తిడి రాళ్ళ అమరిక
- ఇతర గ్రైండర్ కంటే తక్కువ సమయంలో గ్రైండ్ చేయగలదు

MINIT ENGINEERS (I) PVT. LTD.

202, Thiru.Vi.Ka. Street, Municipal Colony, Erode

TAMILNADU - 638 004 Ph: 227050

Distributors :

• KURNOOL : Andhra Kitchen Ware ✆ 27474 • CUDDAPAH : Sai Shashank Enterprises ✆ 53144 • ANANTAPUR : Essar Group ✆ 41565 • HYDERABAD : Suma Agencies ✆ 7537347 • VIJAYAWADA : Rajeswari Enterprises ✆ 435015 • ONGOLE : Sri Balaji Steel Corporation ✆ 32375 • GUNTUR : Vijaya Video Home ✆ 226464, Sri Lakshmi Enterprises ✆ 223857

TEJA PUB

"నాకు దొరకు సానోలె ఉండవల్సిన పనేం లేదు.. బాజేప్తనే ఉంట" అంది..

బైను బాగానే అయింది. ఆమెను దొరింట్లో ఉంచుకోకుంటె దొరిల్లు పేల్చివేస్తమని అన్నలు హెచ్చరిక పంపింఢ్రు.

"నేను దాన్నుంచుకుంట... ఇంకోలగ్గం జేసుకుంట"అన్న వెంకట్రెడ్డిని కొట్టకొట్టబోయింఢ్రు దళిత యువకులు.

"ఎందుకు బుచ్చమ్మకేం తక్కువైంది?" నేనట్లా అంటనని ఎవ్వలూహించలేదు. అందరు నోళ్లు తెరిచింఢ్రు...

"కులం తక్కువైంది... వాళ్లంట రానోల్లు"

"అని ఎవలన్నరు? ఎక్కడుంది? మరామెతోని సంబంధం పెట్టుకున్నప్పుడు అవన్ని యాదికి రాలేదా?" అన్నడు రామస్వామి.

అన్నల భయానికో మరెందుకో కాని వాళ్లకు ఒప్పుకోక తప్పలేదు... "లగ్గం గిగ్గం అటెనుక కాని బుచ్చమ్మను దొరింట్ల ఉండనియ్యింఢ్రి" అన్నడు పోలీసు పటేలు.

ఆ విషయం బుచ్చమ్మసొంటోల్లకు విజయమే అయినా ఆమె పులిబోనులోకి పోతున్నట్టే అనిపించింది నాకు. పాపం బామ్మర్ది బతుకేమయితదో అని చాలాసార్లే అనుకున్న... అక్కన్నుంచెల్లి పోయిన...

నా పెళ్లి, దూరప్రాంతంలో ఉద్యోగం, జీవితంలో స్థిరపడటానికి కోశిశ్ చేసుడవంటి అనేక సంగతులతోని ఊరికి పోవుడు తక్కువైంది. ఆమె గురించి చాలాకాలం, ఏం తెలువలేదు... ఆమె నా జ్ఞాపకాల్లో మాత్రముంది...

ఇంటికి పోయినప్పుడు మా చిన్నాన్న నడిగిన...

"దొరింట్ల ఉన్నదన్నట్టే కాని ఏం సంబురం బిడ్డ? దాని బతుకు ఉంచుకున్న దానిబతుకే అయింది... ఎవ్వరికీ లొంగనపుడు అందర్నీ బామ్మర్దీ అనుకుంట తలెత్తుక తిరిగిందది... నోటిబలంతోని నెగ్గుకొచ్చింది... ఇగ ఓసారి లొంగినంక దాని ముస్మిరీ తగ్గింది... అండ్ల దొరింట్ల ఉండుడాయె... వెంకట్రెడ్డితో పాటు అందరు వాడుకున్నరు దాన్ని. దాని బతుకు కుక్కలు చింపిన విస్తరోలయింది. ఎంత అన్నల భయమున్నా లోపల జరిగేదెవ్వలు జూత్తరు! పంచాయితీల దానికి మద్దతిచ్చినోళ్లే ఎంతయిన దొరింట్లో పోయి ఉండుడేంది అన్నారు. ఏమయిందో ఏమోకాని దానికి పుట్టిన కొడుకు చచ్చిపోయిండన్నారు. దానికి పిల్లలు గాకుండ ఆపరేషను చేయించిండన్నరు... లోపల జరిగేటి యెవ్వల కెరుక? ఏమైనా బామ్మర్ది బతుకు దుంపనాశనమైనట్టే... దొరతోని పాయిందానికంటె ఓ కూలినాలోన్ని చేసుకున్నా అది మంచిగ బతికేది. దొరల కుటుంబాలు ఊళ్లిడిసి పోయినయి గద... అది గూడ వాళ్ల కుటుంబంతోని పోయింది'

బామ్మర్ది కథవిన్న నా మనసు అతలాకుతలమైంది.

"మరిప్పుడు బుచ్చమ్మ ఎక్కడుంటుంది?"

"దొర కుటుంబం కరీంనగర్‌ల ఉంటంది గద... బామ్మర్ది గూడ.. అక్కన్నే ఉంటంది. కాని గా కరీంనగర్‌ల ఎక్కడుంటందో తెలువది... అక్కడికి పెయినంక దాని బతుకింకా గోరమైందని విన్న." అని "ఏంది దాన్ని గురించి బాగడుగుతున్నవు? దాన్ని లగ్గం జేసుకుంటననుకున్నవా? నీకు లగ్గమాయె... పిల్లలయిరి... గదాని సంగతెందుకు?" అని నవ్వుకుంటెల్లిపోయిండు చిన్నాయిన్న.

చిన్నాన్న మాటలు నన్ను బాగ ఆలోచింపజేసినయి... బామ్మర్దిని చేసుకునే పరిస్థితులున్నయా? అంత ధైర్యం తనకుందా? మరి ముట్టుడో? ముట్టుడంటూనే బుచ్చమ్మను ఈలోకమెందుకిట్ల హింసించింది? తనకు భార్య, పిల్లలయినంక తాను బుచ్చమ్మ గురించి ఆలోచించుడెందుకు?

ఎంత ఆలోచించవద్దనుకున్నా ఆమె గురించి ఆలోచిస్తనే ఉన్న... ఆమెను కలుసుకోవాలని, కనీసంగా ఆమెను ముద్దుపెట్టుకోవాలన్న కోర్కె నాలో పెరుగుతుంది. ఒక్కసారి కలుసుకుంటే బాగుండననిపించవట్టింది. కాలం గడ్చినా కొద్ది గుట్టకింద చెలుకల్ల, ఊళ్లె ఆమెను చూసిన సంగతులు యాదికి రాబట్టినయి. ఆమె పనులు కండ్లముందు తిరుగబట్టినయి... సమాజంలో ఓ హోదా, గౌరవం ఉన్న నాకు ఆమెను ముద్దైనా పెట్టుకోవాలన్న కోర్కె కలగడం వింతనిపించవట్టింది.

అనుకోకుండా ఆమె కరీంనగర్ మంకమ్మతోట లేబర్ అడ్డా కాడ కల్సింది. ఆమెను చూసినంక నా కండ్లు వెలిగినయి.

అయితే బామ్మర్దిలో మునుపటి నిగనిగలు లేవు... అవయవాలన్ని ఎక్కడియక్కడ వాడి పోవాల్సిన వయసేం గాదు... నడీడు దాటుతండి. గీ వయసుకే ఆమె చీకిపారేసిన మామిడి పండోలుంది. వాడుకొని పారేసిన చెరుకు పిప్పోలుంది. చిలుం పట్టిన ఇనుపడబ్బోలుంది. ఆమె మొకంల మునుపటి కళ లేదు... నేనామెను చూసి పరేషానయిన...

"ఏంది బుచ్చమ్మా గిట్లున్నవు?" అనడిగిన

"ఎట్లున్న? మంచిగనే ఉన్న గద?" అంది.



"అందర్ని బామ్మర్ది అని పిల్చుకుంట దర్జాగుండే దానివి... గిట్లయినవేంది"

'హూఁ' అని పెద్ద శ్వాస దీసింది బుచ్చమ్మ.

"ఇట్లనన్న ఉన్నందుకు సంతోషపడాలె. సారూ! ఇది కులం మెట్ల సమాజం... మాదిగదానితోని దొరకొడుకు సంసారమంటె ఇంకెట్లుంటది? ఇసొంటి కతలకు ఇంతకంటె మంచి ముగింపులుంట యని నేననుకోను. ఇవ్వన్ని తెలుసుకునే వరకే కాలం గడిసిపోయింది. అన్నల భయానికి నన్ను లగ్గం జేసుకుంటనన్న దొరోడు చేసుకోలేదు... ఇక్కడి కచ్చినంక ఇంకింత గోరం జేసిండు... నేను ఉంచుకున్నదాని కంటె అధ్వాన్నమయిపోయిన... వాడు నన్ను పీల్చి పిప్పి చేసిండు... వాడే కాదు దొర సోపతికాల్లూ నన్ను వాడుకున్నరు... నా బతుకును గోరం జేసింఢ్రు... అవన్నిటి ఫలితమే నేను గిట్లుండుడు. ఇది నాకు కావల్సిన శాస్తో శిక్షో మరేందో తెలువది. కాని జరిగిందిది... ఇండ్ల నా తప్పేముందో మీ అసొంటోల్లకే ఎరుక!"

బుచ్చమ్మ మాటల్ల మునుపటి జబర్దస్తి లేదు... ఆవేశం లేదు... ఆలోచనుంది... "మరి నాతో వస్తవా?"

అనుకోకుండా అనేసిన...

నా మాటలకు నవ్వింది బుచ్చమ్మ--

"శంకరం సారూ! నువ్వింకా ఆ అమాయకత్వంలనే ఉన్నవు... నీది కూడా అప్పటి సదువుకునే వయసు కాదన్న సంగతి మర్చిపోకు... వయసు వేడి ఆదర్శాలు నిన్నింకా వెంటాడుతున్నట్టున్నయి. మరి కులాలు, ముట్టుల్లు ఉన్న సమాజంలో నన్ను నీతోని ఎక్కడికి తీసుకెళ్తవు? మీ ఇంటికా? అంత ధైర్యం నీకుందా? ఒకవేళ తీసుకపోయినా నీ భార్య ఊకుంటదా? నీ పిల్లలూకుంటరా? ఈ సమాజమూకుంటదా? నీ బతుకాగమాగమైపోదా? ఇన్నిట్ని తట్టుకొని నువ్వుండగలవా ? ఉన్నా ఎందుకు? ఏం సాధించుటానికి? ఇది కాని పని... నీకు నడీడు దాటింది.. ఇప్పటికైన కలల్ల బతుకుడు మర్చిపో... వాస్తవాలాలోచించు" అని వెళ్లిపోయింది...

ఎంత తెలివికలది బామ్మర్ది! చదువు ఏమాత్రం రాని బామ్మర్దికి ఇంత తార్కిక జ్ఞానమెట్ల వచ్చింది? ఆమె మాటల్లో ఎంత వాస్తవముంది? అవన్నీ నావల్ల కాదన్న విషయం నాకు తెలుస్తనే ఉంది.

ఆమె పోయిందిక్కే చూసుకుంట కొంతసేపు నిల్చున్న...

అటెనుక తిరిగొచ్చిన... రోజూ ఆమె గురించాలోచిస్తున్నా ఆమెను కలుసుకునుడు

కాలేదు. మరో దిక్కు బతుకు పోరాటం... జీవితంలో వేగం... పిల్లలు... సంసారం... సుఖదుఃఖాలు... అవమానాలు... గౌరవాలు... అయిన వాళ్లనుండి ఛీదరింపులు... చాలా ఏళ్లే గడిచినయి... అయినా బుచ్చమ్మ నా మనసుపొరల్లో ఉండనే ఉంది. నేనైదు పదుల వయసుకు దగ్గర్లో వున్నా ఆమెను తాకాలని, బిగ్గీత కౌగలించుకోవాలని, ఆమెలో కలిసిపోవాలన్న కోర్కె రోజురోజుకూ బలపడటం నాకే వింతనిపిస్తుంది. ఆ కోర్కె నన్ను వెంటాడుతుంది.

మెల్లమెల్లగా మా ఊరుకు దూరమైతున్న... మా ఊరు యాదికచ్చినప్పుడల్లా బామ్మర్ది యాదికత్తంది. తోటలు యాదికత్తన్నయి... చెలుకలు యాదికత్తున్నయి. గుట్టలు... చేండ్లు... బర్రెలు... వాగులు... పొలాలు... పెరండ్లు.. చెరువులు... కుంటలు... కాలువలు... చెలిమలు... ఎడ్లుమేపిన జాగాలు యాదికస్తున్నయి. బామ్మర్ది యాదికస్తుంది. ఆకులో ఆకునై, తీగలో తీగనై ప్రకృతిలో ప్రకృతినై బామ్మర్దితో తిరుగాలనివపిస్తంది... నా వయసు, హోదా, జీవితం, కట్టుబాట్లను, తెంచుకొని బామ్మరిదితో గడపాలనిపిస్తంది. వేగం, ఒత్తిడి... నా కోర్కెను మరింత బలపరుస్తున్నయి... అయితే ఆమెకడుంతో తెలువది. మొన్న మొన్ననే మా ఊరి వచ్చిందని తెలిసి ఊరికి పోయిన. నేనెప్పుడూ ఎడ్లు మేపే చెలుకదగ్గర బుచ్చమ్మను కలుకున్న. ఆమెను చూసి నోరు తెరిచిన... వయుసుకు మించిన ముసలితనం ఆమెనావరించింది.

"ఏంది బామ్మర్దీ?... గిట్లున్నవు?" అని నా కోర్కె గురించి చెప్పిన...

"ఎందుకు నాపై నీకా కోర్కె కల్గింది...? ఈ శరీరంలో ఏముందని?" అంది.

నేనేం మాట్లాడలేదు.

"నేనే చెప్పన్నా! అంటరానిదైన నన్ను ముట్టుకొని లేదా నా శరీరంతో శరీరం కలిపి నీకు ముట్టుడులాంటివేం లెవ్వని చెప్పుకోవాలనుంది... నువ్వందరి లాంటివానివి కావని నిరూపించుకోవన్నని మొదట్నుంచీ ఉంది... అందుకే నీకు నామీద కోర్కె కల్గింది. పెళ్లయి, సంసారమై, పిల్లలయి, నడీడు దాటినంక గూడా నన్ను తాకాలనుందంటే అందుక్కారణం నీకు లభించిన నిరాదరణ... నువ్వు నీ వాళ్లనుకున్న నిన్ను నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురిచేయడం" నన్ను ఎక్స్‌రే తీసినట్టు తీసి చెప్పింది బామ్మర్ది.

నేనేం మాట్లాడలేదు.

"ఈ బామ్మర్ది కుళ్లిపోయింది శంకరంసారూ! ఈ శరీరంల ఏముందిని?" ఎవెంత నోరుగలదాన్నిగా మెదిలినా నన్ను నేను కాపాడుకోలేక పోయిన... ఈ శరీరాన్ని కుక్కలు చింపిన విస్తరాలె చేసింర్రు... చిన్న కులపాడది మానం కాపాడుకునుడెంత కష్టమో నా జీవితమే ఉదాహరణ... వాడి వత్తలై పోయిన ఈ శరీరాన్నింకా కౌగలించుకోవన్ననిపిస్తందా? అనుభవించన్ననిపిస్తందా? నీకు నువ్వు కళంకం తెచ్చుకుంటవా? అయితే నీ ఇష్టం" అని నిల్చుంది.

నేనేంటో విడమర్చి చెప్పింది బామ్మర్ది. ఇప్పుడు నాకామె మీద ఏ కోర్కె లేదు... అయితే వాడివత్తలైయున్న ఆమె శరీరం ఇప్పుడు మరింత అందంగా కనబడుతుంది.

ఆమె కుడి చేయిని నా చేతిలోకి తీసుకున్న... చేతిమట్టమీద ముద్దుపెట్టుకున్న..

ఆమె చేతిని ముద్దు పెట్టుకున్నదామె శరీరంపై మోహంతో మాత్రం కాదు. ఆమె అంటరానిది కాదని చెప్పడానికే. నాలోని మలినాన్ని కడిగిసేసుకోవడానికే... అంటరాని తనమో మానసిక రుగ్మత అనిలోకానికి చాటడానికే ఆమె చేతిని ముద్దిడుకుంటున్న నన్ను పంటపొలాల్నుండి వీస్తున్న పైరగాలి ముద్దిడి పులకింతకు గురిచేసింది.

■


సోరియాసిస్
వివిధ రకములు


బొల్లి



1938 నుండి అనువంశిక ఆయుర్వేదం ద్వారా








సోరియాసిస్ | బొల్లి

పొట్టు రాలే చర్మవ్యాధి

స్కెల్ప్ సోరియాసిస్ (తలలో చుండ్రు వలె ఉండును) ఆర్థ్రైటిస్ సోరియాసిస్ (కీళ్ళ నొప్పులతో) ఫంగల్ సోరియాసిస్ (పొక్కులతో) డ్రైసోరియాసిస్ (పొడిబారినట్లు ఉండే) అనువంశిక వైద్యం ద్వారా నివారణ

గత 13 సం॥లుగా సోరియాసిస్ (పొట్టు రాలే చర్మవ్యాధి) నివారణలో ప్రఖ్యాత వైద్యంగా పేరుగాంచిరి.

ఉబ్బసం, దుమ్ము ఎలర్జీ, సన్ ఎలర్జీ, కీళ్ళవాతం, సయాటికా నరముల బాధ, తలచుండ్రు, పేను కొరుకు అనుభవ వైద్యం ద్వారా నివారణ.

డా॥ బసవయ్య ఆయుర్వేద హాస్పటల్
జగన్నాథపురం, మునసబుగారి జంక్షన్, కాకినాడ
తూ॥గో॥జిల్లా - 533 002. (0884) 372703, సెల్ : 98481 - 62013

శుక్ర, శనివారం చికిత్స కలదు. కాకినాడ (10 a.m. to 9 p.m.)

క్యాంపులు
ఆదివారం : వల్లూరి వారి వీధి, కలువపువ్వు సెంటర్ : మండపేట
సోమవారం : అక్కయ్యపాలెం, మెయిన్‌రోడ్, దొండపర్తి జంక్షన్, కనకసాయి క్లాత్ షోరూమ్ పైన:విశాఖ
బుధవారం : వేల్పూరు రోడ్, వెంకట కృష్ణా థియేటర్ : తణుకు
10 a.m. to 6 p.m.